PRAMUKHANDHRA

23rd Year of Publication

We carry the news and views of Telugus

ప్రముఖాంధ్ర

₹15

ఏప్రిల్ 2017

సంపాదకుడు

గోటేటి శ్రీ రామారావు

THE ONE AND ONLY TELUGU MAGAZINE CIRCULATED IN USA, UK, CANADA,
GERMANY, AUSTRALIA, MAURITIUS, SOUTH AFRICA, UAE, KUWAIT, SINGAPORE, MALAYSIA & ALL OVER INDIA

అతులిత పుష్ప పల్లవ ఫలాన్విత
భూరుహ భూరివల్లరీ
- మన మాతృభాష ఔన్నత్యం అభివ్యక్తీకరించడం,
ప్రతీ ఉషస్సున లేవగానే
పాఠకులపై భారం వేయరాదని,
ఆరాధించడమనే తపనం, తపస్సు!
అర్థ, వృద్ధ భారాన్ని మోస్తూనే

268 నెలలుగా
268 సంచికలను

శ్రీ వేంకటేశ చరణౌ చరణం ప్రపద్యే।

ప్రముఖాంధ్ర

- వెలువరించ కలిగిదండంటే ఏడుకొండల ఱేడు కృప! వాగ్దేవి యిచ్చిన శక్తి!

'ప్రముఖాంధ్ర' వెబ్ ఎడిషన్ చూచినవారు
పాత పత్రికలను చూచినవారూ 'ప్రముఖాంధ్ర' కోరుతున్నారు.
కోరినవారందరికీ పంపాలనే ఉన్నది.
ధనసంపత్తి కలవారూ, మన సంపత్తి కలవారూ
ప్రముఖాంధ్ర నిధికి యధోచితంగా సహకరించండి.
రు.10000లు మించి పంపించిన ప్రదాతల పేర్లను
వారి ఫోటోలతో ప్రచురిస్తాం.
(ఉడతా భక్తిగా చిన్న విరాళములనూ పంపవచ్చు)

గోటేటి శ్రీరామారావు
స్థాపక సంపాదకుడు

చిరునామా:
16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 600 033.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com

ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

ఏప్రిల్ 2017

సంపుటి : 23 **267** సంచిక : 4

జాతికోసం తపించు! భాష కోసం పరితపించు!

నా భాషా! నా జాతీ! నా సంస్కృతీ! నా సాంప్రదాయం! –అని అనుకోవడంలో అనాగరికం లేదు. అనౌచిత్యమూ కాదు. అన్య భాషలను ద్వేషించడమే అనౌచిత్యం!! అమ్మ భాషను ఉపేక్షించడం అంతకన్నా అనౌచిత్యం, తప్పిదం!

దేహం నా దేహమని తపించే ప్రతీవాడూ ఈ భాష నా భాష యని తపించాలి.

భాషను నిలుపుకుంటే జాతి నిలుస్తుంది; జాతిని భాష జీవిస్తుంది! ఈ రెండింటికీ గల అవిభాజ్య సంబంధం ఇదేనని భాషాభి మానులకూ భాషారాధకులకు మాత్రమే అవగాహనమవుతుంది.

అలుకు బొందుకు జీవితం, అపరిశుభ్రత, పెద్దల పట్ల అవిధేయత, గురు విరోధము ఆయువు కదుకుందచేయు– అని మహా భారత గ్రంథములోని ఆనుశాసినక పర్వం తెలియజేసింది. రామాయణ, మహాభారత గ్రంథములను మనం చదవం, గనుక మనకు మననం కావు, మననం కావాలనీ ప్రయత్నించం.

ఆపద, వ్యాధి, వార్ధక్యము లెవ్వరికినీ తప్పవు. సజ్జనోత్తములు దీని ఆవశ్యకమును గుర్తించి స్వస్థులై ఓపగ నేర్తురు' అన్నాడు సుగుణాధ శతకకర్త. అది కూడా శాంత వృత్తీ స్వాభావికులకు మాత్రమే వర్తిస్తుందని ఆయనే చెప్పాడు. ఇందుకో చిట్కాను కూడా చెప్పాడు. ఎక్కువమంది సంతానాన్ని కనండి. ఎంత ఎక్కువగా సంతానవంతులవుతారో వారికి అంత ఆరోగ్యము కలుగుతుం దన్నాడు. ఈ విషయ అంతర్సత్యాన్ని మనవాళ్లు అర్థం చేసుకోలేదు. దేశంలో వలసలెక్కువైనారు వారికి సంతాన పరిధిలేకపోవడం, మనవారి మెదడుల్లో అధిక సంతానోత్పత్తి అరిష్టం అనే పరిధుల్ని గీసి గిచ్చడం వలన హిందూ జనాభా ఉత్పత్తి తరిగిపోతున్నది.

వలసవచ్చినవారీ నిబంధనలబంధంలో చిక్కుకోనందున హిందూ జనోత్పత్తి తగ్గిపోతున్నది. జాతి తగ్గిపోతున్నప్పుడు జాతికోసం తపించేవారు తగ్గిపోతున్నారు. జాతిపై అభిమానం లేనివారికి భాషపై అభిమానం ఉండదు. ఆ భాష మాట్లాడేవారు లేనపుడు, ఆ భాష మనుగడా పోతుంది. ఆ జాతీ అదృశ్యమవు తుందని, 'యునెస్కో' చెప్పిందన్నారు. ఈ మాటలను మూర్ఖులు విశ్వసించవచ్చునేమోగానీ భాషాభిమానులు విశ్వసించరు. తెలుగుతల్లి శుభభాగ్యమేమోగానీ, ప్రపంచంలోని పలు ప్రదేశాల్లో తెలుగు వారున్నారు. తెలుగుదనం ఉన్నది, తెలుగు ధనం (సంపద) ఉన్నది.

చీమలు దూరని చిట్టడవులందు కూడా తెలుగు ఉన్నది.

ఆ మధ్య సిద్ధేశ్వరానంద భారతీ స్వామివారు మాట్లాడుతూ, దండకారణ్యంలో మూడు వందల ఏండ్లుగా నివసిస్తున్న మహాత్పురుషుని వారి తెలుగును విని మహదానందమందారన్నారు. రసవంతమైన పద్యం చదివేసరికి ఈ పద్యం ఎవరిది నాయనా? అని అడగ్గా, పోతన వ్రాసారన్నారట, పోతనా? ఎవరతడు? నేనిక్కడకు వచ్చి వందల ఏళ్లయింది అన్నారట.

అటువంటి ఆయువును అధిగమించిన ఆంధ్రులు పుట్టిన ఈ గడ్డపై తెలుగు అంత త్వరగా అదృశ్యం కాదు. భారత భారతీముఖ కనుబొమల నుంచీ జనించిన ఆంధ్ర భాష దృష్యం గాకుండా ఉండదు. ఆంధ్రభాష చిరంజీవో భవ!

సంజీవశరదశ్శతమ్ అని విశ్వసిద్ధం. దృఢసంకల్పంతో గుండెల్ని పెగలించి మరీ చెబుదాం.

బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు

Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com
YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-

శ్రీ జగద్గురు భారతీతీర్థ మహాస్వామి చరణుల ఉపదేశము

ధర్మ సంస్థాపనకే భగవంతుని అవతారాలు

సమస్త ప్రాణులూ సుఖాన్నే కోరకుంటాయన్నది సర్వజన విదితం. కేవలం మానవుడు మాత్రమే సుఖం కోసం ప్రయత్నశీలుడు అన్నది సత్యదూరం. దేవదానవాదులు కూడ తమ సుఖం కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు. దుఃఖాన్ని తొలగిస్తేనే కాని సుఖం లభించదు. సుఖంతో శాంతి వస్తుంది. సుఖ శాంతులది గట్టి అనుబంధం. శాంతి కావాలనుకోవటం వైదిక పరంపరలోని భాగమే!

సృష్టికర్త అయిన పరమేశ్వరుడు జగత్తుయొక్క సౌందర్యాన్ని సుస్థిరం చేయడానికై ధర్మ వ్యవస్థను రూపొందించాడు. ఆ ధర్మజ్ఞానం వేదాలనుండి మాత్రమే లభిస్తుంది. వేదం పరమేశ్వరుని నిశ్వాసరూపం. **'నిఃశ్వసితమస్య వేదాః'** అని చెప్పబడింది. అందుకనే శ్రీశంకర భగవత్పాదులు వేదాలను నిత్యము అధ్యయనం చేస్తుండాలని, సత్కర్మలను అనుష్ఠిస్తుండాలని చెప్పారు. **'వేదో నిత్య మధీయతాం తదుదితం కర్మ స్వనుష్ఠీయతామ్।'**

జీవితంలో కర్మకు అత్యంత ప్రాధాన్యత ఉన్నది. కర్మ లేకపోతే జీవితమెలా? ఏకర్మ అనుసరణ యోగ్యం, దేనిని త్యజించాలి అనే జ్ఞానం మనకుండాలి. దీనికాధారం శ్రుతి స్మృతులే. పురాణాలలో కూడా ఈ విషయం చెప్పబడింది. విహితకర్మలనాచరిస్తే పుణ్యం లభిస్తుందని చెప్పబడింది. నిషిద్ధ కర్మలనాచరిస్తే పాపం అని కూడా చెప్పారు. నిషిద్ధకర్మల ఫలం మరో జన్మలో కూడా అనుభవించాలి. అది నరకయాతనకు కారణమవుతుంది. యుగారంభంలో ప్రజల ప్రవృత్తి కర్మాచరణ వైపు మొగ్గు చూపుతుండేది. అంటే ధర్మం మీద వారి మనస్సు స్థిరంగా ఉండేది. కాని కాలగమనంలో నెమ్మదిగా కర్మానుష్ఠానం చేసేవారి మనస్సులలో శైథిల్యం వచ్చింది. కర్మాచారణలో న్యూనత, లోపం ఏర్పడింది. ధర్మంలో అస్థిరత ఏర్పడింది. అప్పుడు ధర్మస్థిరతకై దైవీశక్తి యొక్క ఆవశ్యకత కలిగింది. ఆ సమయంలో భగవంతుడి అవతారం ఆవిర్భవించింది. భగవద్గీత భాష్య అవతారికలో శ్రీశంకర భగవత్పాదుల వారు ఇలా స్పష్టీకరించారు.

'దీర్ఘేన కాలేన, అనుష్ఠాతృణాం కామోద్భవాద్ హీయమన వివేకవిజ్ఞాన హేతుకేన
అధర్మణే అభిభూయమానే ధర్మే ప్రవర్థమానే చ అధర్మే జగతః స్థితిం పరిపిపాలయిషుః
స ఆదికర్తా నారాయణాఖ్యో విష్ణుః
భౌమస్య బ్రహ్మణో బ్రాహ్మణత్వస్య రక్షణార్థం దేవక్యాం
వసుదేవాద్ అంశేన కృష్ణః కిల సంభభూవ।'

ఓ భారతా! ఎప్పుడు ధర్మగ్లాని సంభవిస్తుందో అప్పుడు భగవంతుడు అవతరిస్తుంటాడు. అదే భగవంతుని అవతారానికి ముఖ్య కారణం. భగవంతుడే స్వయంగా ఇలా చెప్పాడు:

యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత।
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్॥

ఈ సృష్టే భగవంతుడి లీల. అవతారం కూడా భగవంతుడి లీలే! భగవంతుడు లీలా పురుషోత్తముడు. రామకృష్ణ, శివ, హనుమాన్, దుర్గాది రూపాలలో పరమేశ్వరుడు ఎన్నో లీలలను చేశాడు. భగవతి దుర్గామాతయే కృష్ణుని రూపంలో అనేక లీలలను చేసి చూపిందని దేవీ పురాణంలో ఉన్నది.

శక్తి పరమస్థితిని స్వీకరించటం క్రొత్త విషయమేమీ కాదు. శక్తి లేకపోతే శివుడు ఏమీ చేయలేడు. కనీసం స్పందన కూడా ఉండదు. అందువలననే త్రిమూర్తులు శక్తిని ఆరాధించి తమ కార్యాలను సఫలమొనర్చుకొంటారు. అంతేనా? హరిహరులు తమతమ వివిధ అవతారాలలో శక్తిని ఉపాసించి కృతకృత్యులయ్యారు.

కాబట్టి సౌందర్యలహరిలో (1వ శ్లోకం) ఇలా చెప్పారు.

శివః శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చేదేవం దేవో నఖలు కుశలః స్పన్దితుమపి।
అతస్త్వామారాధ్యాం హరిహర విరించాదిభిరపి
ప్రణన్తుం స్తోతుం వా కథ మకృత పుణ్యః ప్రభవతి॥

దీనికంటే విశేషమైన విషయం మరొకటున్నది. హరి తన మోహినీ అవతారంలో హరున్నే మోహింపజేశాడు. ఆయన మనస్సును సంక్షోభింపజేశాడు. అది శక్తియొక్క వినోదం. సౌందర్యలహరి (5వశ్లోకం)లో ఇలా వర్ణించారు.

హరిస్త్వామారాధ్య ప్రణతజన సౌభాగ్య జననీం
పురానారీ భూత్వా పురరిపుమపి క్షోభమనయత్॥

శక్తి బహురూపిణి. త్రిగుణాత్మకమైన శక్తిని అనేక రూపాలలో ఉపాసిస్తారు. దుష్టులను సంహరించటానికై శక్తి అనేక రూపాలను ధరించింది. భ్రమర రూపంలో దుష్టరాక్షసులను సంహరించింది. ఛండాసుర, మహిషాసుర, శుంభనిశుంభాది రాక్షసులను సంహరించి దేవతలో మనోవాంఛలను పూర్తి చేసినది కూడా అదే శక్తి. దేవాసుర సంగ్రామంలో విజయాన్ని సాధించిన దేవతలు తమ స్వీయ బలంతో విజయాన్ని పొందగలిగామనే భావనతో గర్వంతో విఱ్ఱవీగసాగారు. అది గ్రహించిన సర్వవ్యాపినీ శక్తి దేవతలకు గర్వభంగమొనర్చి వారికి కల్యాణమగునట్లు చేసినది. అట్టి శక్తికి నమస్కారములు.

చితిరూపేణ యాకృత్స్న్ వ్యాప్య స్థితా జగత్।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః॥

సమాజంలో అసురీ వృత్తి పెరిగినప్పుడు, ప్రజలకు అనేక రకాల కష్టాలు, సంకటాలు పెరుగుతున్నప్పుడు, తాపసులైన మునులు కూడా దుఃఖాన్ని అనుభవిస్తున్నప్పుడు, భగవంతుడు రాముని రూపంలో, కృష్ణుని రూపంలో అవతరించి దుష్టశక్తులను నాశనమొనర్చి, శిష్ట జనులను రక్షిస్తాడు. అది పరంపరానుగతంగా మన ఆలోచన. రామాయణ రచయిత మహర్షి వాల్మీకి, శ్రీమద్భాగవత రచయిత వ్యాసమహర్షి భగవంతుడి అవతారాల గురించి చేసిన వర్ణనలు కేవలం

కథాగమనంలో చేసినవి కావు. రాజు నకకుంతకుడు చెప్పినట్లు మహాకవి కేవలం కథ గురించి మాత్రమే ఆలోచించడు. తన కావ్యాన్ని రసవంతం చేయటానికి ప్రయత్నిస్తాడు.

నిరన్తరరసోద్ గారగర్భసన్దర్భ నిర్భరాః।
గిరః కవీనాం జీవన్తి కథా మాత్రమాశ్రితమ్॥

వాల్మీకి మహర్షి, వ్యాసమహర్షి భగవంతుని అవతారాలకు సంబంధించిన కథలను రసవంతం చేయటమే కాదు ధర్మానికి సంబంధించిన విషయాలను కూడా వ్రాసి తమ గ్రంథాలను శాశ్వతమైన కావ్యాలుగా తీర్చిదిద్దారు.

ప్రపంచంలో సత్పురుషులు మంచితనాన్ని ప్రశంసిస్తారు. దుష్టుల దుష్టతను తిరస్కరిస్తారు. గర్హితమైన జీవితాలను ప్రజలు ఆమోదించరు. రావణుడు, దుర్యోధనుడు వంటివారి జీవితాలను ఆదర్శవంతమైనవిగా భావించి తమ పిల్లలకు రావణుడు, దుర్యోధనుడు అనే పేర్లను పెట్టుకోరు. సమాజహిత చింతకులైన వారిని, సమాజం మాన్యులుగా గౌరవించేవారిని ఆదర్శపురుషులుగా స్వీకరించ వచ్చునని, సద్గ్రంథాలు మనకు బోధిస్తున్నాయి. రామవద్వర్తితవ్యం న తు రావణవత్. రాముడి వంటి వ్యక్తి మన కాదర్శం కావాలి. రావణుని వంటివారు కాదు. రామాయణాన్ని రచించటానికి ముందు వాల్మీకి మహర్షి నారదమునిని ఇలా ప్రశ్నించాడు.

కో న్వస్మిన్ సామ్ప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్।
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః॥

సమస్త సద్గుణయుక్తుడు, పరాక్రమశాలి. ధర్మ మార్గాన్ని గ్రహించి తదనుసారం వ్యవహరించేవాడు, కృతజ్ఞుడు, సత్యవాక్యపాలకుడు, దృఢసంకల్పుడు అయిన వ్యక్తి లోకంలో ఇప్పుడెవడున్నాడు.

ఒకే వ్యక్తిలో ఈ విశేషాలన్నీ ఉండటం ప్రాయః సంభవం కాదు. అందువలన నారదముని కొంచెం ఆలోచించి ఇక్ష్వాకువంశంలో రాముడనే ఒక పురుషుడున్నాడని అతడు సకల సద్గుణాలంకృతుడని, ప్రజల ప్రశంసలకు గురయిన వాడని చెప్పాడు.

'ఇక్ష్వాకువంశ ప్రభవో రామో నామ జనైః శ్రుతః'

రాముడి కథ, రాముడి ఆదర్శం గొప్ప మహత్తు కలవి. యుగయుగాంతరం వరకు ఆయన కీర్తి వ్యాపించియున్నది.

న్యాయమార్గంలో నడిచే వ్యక్తికి తిర్యగ్ జంతువులు కూడా సహాయపడ్డాయి. దానికి వ్యతిరేకంగా అన్యాయమార్గంలో నడిచే వ్యక్తిని సోదరుడు కూడా త్యజిస్తాడు.

యాన్తి న్యాయ ప్రవృత్తస్య తిర్య ఞ్చోఽపి సహాయతామ్।
అపన్థానన్తు గచ్ఛన్తం సోదరోఽపి విముఞ్చతి॥

న్యాయాన్ని ధర్మాన్ని అనుసరిస్తూ నడిచేవారికి మనుష్యులు మాత్రమే కాదు పశుపక్ష్యాదులు కూడా సహాయం చేస్తాయి. రామునికి సహాయం చేయటానికై వానరులు ముందున్నారు. సీతాపహరణం సమయంలో జటాయువు రావణుడితో యుద్ధం చేశాడు. తన ప్రాణం పోయినా ఫరవాలేదనుకున్నాడు. అధర్మమార్గంలో పయనించే రావణుడు తన తమ్ముడైన విభీషణుణ్ణి ధర్మమార్గం తెలిసిన వాణ్ణి తరిమికొట్టాడు. ఆ కారణంగా విభీషణుడు, తన అన్న రావణుని వదలిపెట్టి రాముని శరణువేడుకొన్నాడు. అందువలన రావణునికి హాని కలిగింది. దీని వలన మనకొక విషయం స్పష్టమయింది. అధర్మ మార్గం నిన్ద్యనీయమైనది. దాని ఫలితం ఎల్లప్పుడూ దుఃఖమే.

వాల్మీకి రాముని ధర్మస్వరూపుడు అన్నాడు. రామో విగ్రహవాన్ ధర్మః. ధర్మానికి మరోపేరు రాముడు. కృష్ణుడు కూడా ధర్మాన్ని విలక్షణ రూపంతో చిత్రించాడు. కృష్ణుడి చరిత్రను చాలా జాగ్రత్తగా అధ్యయనం చేయాలి. అది మధురాతి మధురం. సూతునితో శౌనకాది మునివర్యులు ఇలా అన్నారు: మేము శ్రీకృష్ణుని కథను విని మాత్రమే సంతృప్తి చెందటం లేదు. ఎందుకనగా రసజ్ఞులకు ఆ కథలో పదం, పదాంతంలో రసాస్వాదన చేసిన ఆనందం లభిస్తోంది.

వయం తు న వితృప్యామ ఉత్తమశ్లోకవిక్రమే।
యచ్ఛృణ్వతాం రసజ్ఞానాం స్వాధు స్వాధు పదే పదే ॥

బాల్యంలోనే శ్రీకృష్ణుడు పూతన, శకటాసురుడు మొదలైన రాక్షసులను సంహరించి ప్రజలను ఆశ్చర్యంలో ముంచెత్తాడు. ఒక విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. శ్రీకృష్ణుని జీవితం అనుకరణీయం కాదు. కాని ఆయన ఉపదేశం మాత్రం సదా ఆచరణీయం. పాలనీయమూ. రాముని జీవితంతో శ్రీకృష్ణుని జీవితాన్ని పోల్చరాదు. అవి భిన్నమైనవి. అందువలననే **'రామవద్వర్తితవ్యం న తు కృష్ణవత్'** అన్నారు. అంటే రామునివలె జీవించు కృష్ణునివలె కాదు అని. అదే ఆదర్శం.

భగవంతుడి అవతారాలు సాధారణంగా రెండు రకాలు. దుష్ట సంహరణ కోసం కొన్ని అవతారాలుంటాయి. మరికొన్ని అవతారాలు ప్రజలకు సన్మార్గాన్ని అనుసరించేటట్లు ప్రేరణ అందించేవి. రెండూ కూడ వస్తుతః ధర్మసంస్థాపనార్థమే. ప్రజలను రక్షించటానికి భగవంతుడు స్వీకరించిన అవతరాలు రెండవరకానికి ఉదాహరణలు. రామ, కృష్ణ, పరశురామ, నృసింహ వంటి అవతారాలలో భగవంతుడు అనేకమంది దుష్టులను సంహరించి ధర్మాని స్థాపించాడు. దత్తాత్రేయ అవతారంలో గురు రూపంలో భగవంతుడు అనుగ్రహించాడు. అలాగే శ్రీశంకర భగవత్పాదులుగా ప్రజలకు ఆత్మోద్ధారణకు మార్గాన్ని ప్రసాదించాడు. గురురూపంలో ఉన్న అవతారం విలక్షణమైనది. సార్వకాలికమూ, సార్వజనీనమూ అయిన తత్త్వాన్ని ఉపదేశించి సమస్య మానవజాతి ఉద్దరణకై ఆయన అందించిన తత్త్వ జ్ఞానం సార్వకాలికమైన సత్యం. అజ్ఞానం కారణంగా వటవృక్షం క్రింద కూర్చున్న పరమేశ్వరుడు, శ్రీశంకరాచార్య రూపంలో అవతరించి అందరినీ ఉద్దరించారు.

అజ్ఞానాన్తర్గహనపతితతా నాత్మవిద్యోపదేశైః
త్రాతుం లోకశ్చవదవశిఖతాపపావచ్యమానాన్।
ముక్త్వా మౌనం వటవిటపినో మూలతో నిష్పతన్తి
శంభోర్మూర్తిశ్చరతి భువనే శంకరాచార్యరూపా॥

రెండు రకాల అవతారాల రూపాలు మనోహరం. కల్యాణ ప్రదాలు. ఎవరి చిత్త వృత్తి ఎందులో ఆనందాన్ని పొందుతుందో, దాని ప్రకారం ఒక ఆదర్శాన్ని, ఉపదేశాన్ని స్వీకరించి, జీవితాన్ని సార్థకం చేసుకొని, పరమశాంతిని పొందవచ్చును. ●

We Provide your comfortable Stay and Tasty Food Hospitality

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

Beautiful City - Beautiful Hotel

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

తెలుగు భాషా సాహిత్యోద్ధారకుడు బ్రౌన్ దొర తెలుగు భాషకు క్రౌన్ తొడిగాడు



చరిత్రలో కొన్ని సంఘటనలు యాదృచ్ఛికంగా జరుగుతాయి. వాటివల్ల అనూహ్యమైన మార్పుతో చరిత్రలో చోటుచేసుకుంటాయి. సి.పి. బ్రౌన్ ఉద్యోగరీత్యా భారతదేశానికి రావటం వల్ల తెలుగు భాషకు అనూహ్యమైన, అపారమైన మేలు జరిగింది

ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 1798 నవంబరు 10న క్రైస్తవ మిషనరీ డేవిడ్ బ్రౌన్ దంపతులకు కలకత్తాలో జన్మించారు. బ్రౌన్ తండ్రి డేవిడ్ బ్రౌన్ కలకత్తాలో అనాథ శరణాలయానికి మేనేజర్. సంస్కృతం వంటి భారతీయ భాషల్లో పండితుడు. ఆయన 1812లో హఠాత్తుగా మరణించడంతో సి.పి. బ్రౌన్ తల్లితోపాటు 1812లో లండన్ వెళ్ళారు. ఆయన విద్యాభ్యాసం 1812 నుండి 1817 వరకు లండన్‌లో సాగింది. సివిల్ సర్వీస్ ఉద్యోగ శిక్షణా నిమిత్తం 1817 ఆగస్టు 4వ తేదీన బ్రౌన్ మద్రాసు హేయిలిబరీ కళాశాలలో చేరారు. నాలుగు సంవత్సరాల శిక్షణా కాలంలో అప్పటి గవర్నర్ మన్రో విధించిన నియమనిబంధనలకు అనుగుణంగా ప్రతి సివిల్ సర్వీసు ఉద్యోగి విధిగా రెండు భారతీయ భాషలు నేర్చుకోవాలి. అందువల్ల బ్రౌన్ శిక్షణా కళాశాలలో తెలుగు, మరాఠీ భాషలను నేర్చుకున్నాడు. వెలగపూడి కోదండరామయ్య పంతులు బ్రౌన్‌కు తెలుగు అక్షరాలు నేర్పించాడు. 1820లో అప్పట్లో ప్రసిద్ధమైన పెద్దబాలశిక్ష రచయిత పూదూరి సీతారామశాస్త్రి బ్రౌన్‌కు తెలుగు భాషపట్ల అభిరుచిని కలిగించాడు.

బ్రౌన్ సివిల్ సర్వీస్ శిక్షణ అనంతరం 1920 ఆగస్టులో కడపలో కలెక్టరుగా చేరారు. హన్‌బరీ తెలుగుభాషా ప్రావీణ్యంతో ప్రభావితుడైన బ్రౌన్ తెలుగు భాషను శ్రద్ధగా నేర్చుకున్నాడు. ఉద్యోగరీత్యా మచిలీపట్నం (1824), రాజమండ్రి (1825) పట్టణాలలో జడ్జిగా, పోస్టుమాస్టర్ జనరల్‌గా పనిచేశారు. గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా (1832–33) పనిచేసే సమయంలో దారుణమైన కరువు సంభవించింది. నిజాన్ని నిర్భయంగా నివేదించే వ్యక్తిత్వం గల బ్రౌన్ కరవు తీవ్రతపై అధికారులకు నివేదిక పంపించాడు. వాస్తవాన్ని జీర్ణించుకోలేని పై అధికారులు బ్రౌన్ చర్యను నిరసిస్తూ సంజాయిషీ నోటీసిచ్చారు. 1834లో ఉద్యోగ బాధ్యతల నుండి తప్పుకొని లండన్ వెళ్లారు. మూడేళ్లపాటు లండన్‌లో వుండి, తెలుగు భాషా గ్రంథాలు శ్రద్ధతో చదివారు. 1837లో తిరిగి మద్రాసు వచ్చి ఈస్టిండియా కంపెనీలో పర్షియన్ భాషకు అనువాదకుడిగా చేరారు. దాంతోపాటు మద్రాసు కళాశాల బోర్డు సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. 1854లో అనారోగ్యం వల్ల పదవీ విరమణ చేసి, లండన్ వెళ్ళాడు. అక్కడ 1855 నుండి మరణించేంతవరకు (1884 డిసెంబరు) తెలుగు ప్రొఫెసర్‌గా చేరారు. భారత దేశంలో సేవాదృష్టితో, కడప, మచిలీపట్టణంలో పేద విద్యార్థులకు ఉచిత విద్యాబోధన సౌకర్యాలతో రెండు పాఠశాలలను నెలకొల్పారు.

తెలుగు భాషా సాహిత్య కృషి

తెలుగు భాషా సాహిత్యాల పట్ల అభినివేశంతో అజ్ఞాతంగా ఉన్న ఎన్నో తాళ పత్ర గ్రంథాలను తన సొంతధనంతో పండితుల ద్వారా తెప్పించి, పరిష్కరించి ప్రచురించారు. తెలుగు నేర్చుకొనే ఆంగ్లేయుల కోసం ప్రామాణికమైన తెలుగు వాచకాన్ని (1825) రూపొందించారు. తెలుగు సంస్కృత భాషల్లో ఛందస్సులను నిశిత దృష్టితో పరిశీలించి, ఆంధ్ర గీర్వాణ చందం (1827) గ్రంథాన్ని విమర్శ దృష్టితో పండితుల మెప్పు పొందే విధంగా రాశారు. మద్రాసు కాలేజీ బోర్డు వారు ఆ గ్రంథాన్ని గొప్పగా ప్రశంసించి, బ్రౌన్‌ను వేయి సవరనుల బహుమతితో ఘనంగా సత్కరించారు.

బ్రౌన్ తెలుగు భాషా సాహిత్యాల కృషికి కార్యస్థానమైన కడపలో ఆయన నివాసాన్ని అప్పట్లో బ్రౌన్ కాలేజీగా వ్యవహరించేవారు. దేశంలో వివిధ ప్రాంతాల నుండి ప్రసిద్ధులైన పండితులు పర్యం అద్వైత బ్రహ్మశాస్త్రి, పురాణం హయగ్రీవ శాస్త్రి, జూలూరి అప్పయ్య దీక్షితులు, పువ్వాడ వెంకట్రావు, అయోధ్యాపురం కృష్ణారెడ్డి వంటి పండితులను పిలిపించి, వారికి సొంతంగా జీతాలిచ్చి, శతాధిక తాళపత్ర గ్రంథాలను సేకరించి, పరిష్కరించి ప్రచురించారు. అపారమైన భాషా సాహిత్య కృషివల్ల ఆర్థికంగా కటకటలాడుతూ అప్పులు చేయవలసిన స్థితి ఏర్పడింది. సాటి బ్రిటీష్ అధికారులంతా ఆదివారాల్లో వేటకుక్కలతో షికార్లు చేస్తూ మందులు, విందులు, విలాసాల్లో మునిగి తేలుతుంటే బ్రౌన్ దొర పుస్తకారణ్యాలలో తాళపత్ర గ్రంథాల అన్వేషణలో మునిగి తేలుతుండేవారు.

బ్రౌన్ కృషి ఫలితంగా అమూల్యమైన గ్రంథాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో పండితులు నిరసనకు గురైన వేమన పద్యాలను సేకరించి 693 పద్యాలతో (1829) ఆంగ్ల వ్యాఖ్యానంతో ప్రచురించారు. మలిముద్రణగా 1164 పద్యాలతో సముచిత ఆంగ్ల వ్యాఖ్యానంతో (1839) ముద్రించారు. ఇప్పటికీ బ్రౌన్ నిఘంటువు తెలుగు భాషకు ప్రామాణికం. కడపలో బ్రౌను గ్రంథాలయమును జ్ఞానమద్ది హనుమచ్ఛాస్త్రి గారు ఎంతో కాలం నిర్వహించారు. ●

Lovely Stay at Holy Tirupathi *The Gateway of Lord Balaji*

HOTEL MAYURA

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels@yahoo.co.in, Grams :

ఆలోచనలే ఆలంబన

- రచయిత్రి జలంధర

జలంధరా చంద్రమోహన్ మంచి రచయిత్రి. కాలానుగుణంగా జీవితాన్ని అందంగా మలచుకోవాలి– అంటారు జలంధర. డా॥ జలంధర గాలి బాలసుందరరావుగారి ఏకైక పుత్రికారత్నం. తండ్రి వలెనే జలంధర రచయిత్రి, సంస్కారవంతురాలు. ముదిగొండ లింగమూర్తిగారి సలహాపై అప్పుడే చలనచిత్రరంగంలో కథానాయకునిగా ప్రవేశించిన చంద్రమోహన్‌కిచ్చి వివాహం చేసారు. అలా ఆమె జలంధరా చంద్ర మోహన్‌గా గృహస్థ జీవితంలో అడుగుపెట్టినా సహజసిద్ధమైన రచయిత్రిగా కొనసాగుతూనే వచ్చారు.

ఇటీవల పొట్టి శ్రీరాములు మెమోరియల్ నెలనెలా వెన్నెల స్మారకోపన్యాసంలో ఆలోచనలే జీవితానికి ఆలంబన అనే చక్కని ఉపన్యాసం చేసి సభికులను ఆకట్టుకున్నారు.

రచయిత్రి కాబట్టి– ఆమె తన ఉపన్యాసాంశాన్ని నిర్దుష్టంగా చెప్పగలిగారు. ఉప న్యాస సారాంశం:

మన ఆలోచనలే మన జీవితానికి ఆలంబన. వాటిని సరిచేసుకోవడం ద్వారా జీవితాన్ని బాగుచేసుకోవచ్చు.

ఎప్పుడో చిన్నప్పుడు అమ్మమ్మలు, నాయనమ్మలు అనవసరంగా చెడు మాటలు అనకూడదు. తథాస్తు దేవతలు ఉంటారు అనేవారు. ఆ మాటల విలువ ఆధునికుల పరిశోధన ద్వారా తెలుసుకుంటున్నారని 'థియోసాఫికల్ సొసైటీ' స్థాపించిన అనిబిసెంట్ పరిశోధనను ఉదహరించారు. మనలోని చైతన్య మేధకు మంచి, చెడు తెలియవని, మనిషి ఏది పదేపదే అనుకుంటే అది చెయ్యడమే దాని పని అని వివరించారు. ప్రయత్నపూర్వకంగా ఆలోచలనను, మాట్లాడే మాటలను మార్చుకోవడం ద్వారా జీవితాలను బాగు చేసుకోవచ్చని ఆధునిక ప్రపంచం తెలుసుకుంది. చెడు విమర్శ, ఆత్మ న్యూనత, అహంభావం వంటి ప్రతికూల విషయాలు అణు విస్ఫోటనం కన్నా ప్రమాదకరమైనవి. కనుక ఎవరిని వారు ప్రేమించుకోవడం, తనను తాను క్షమించుకోవడం, ఇతరులను ప్రేమించడం చాలా ముఖ్యం. దీనిని సాధన చేయడం వల్ల క్యాన్సర్‌ను కూడా జయించవచ్చని ఆమె సోదాహరణంగా వివరించారు. ప్రతీ మాటకు స్వరం ఉంటుందని, నేటి యువత ఉపయోగిస్తున్న పదాలు కొన్ని ముఖ్యంగా ఆంగ్ల పదాలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. అటువంటి కొన్ని మాటలను ఉదహరించారు. నేటి సినీ సాహిత్యం కూడా యువతలో మంచి ఆలోచనలను కలిగించడం లేదని విమర్శించారు. వీటి ప్రభావం యువత నడవడికపై ప్రతిబింబిస్తుంది. దేవుడిని నమ్మనివారు కూడా శక్తిని నమ్ముతారని, మన ఆలోచన, మాటలు ఆ శక్తిని ప్రభావితం చేస్తాయన్నారు. చక్కని ఆలోచనలు ఉన్నవారు శరీరం చుట్టూ మంచి శక్తి వలయాన్ని కలిగి ఉంటారని, అటువంటి వారి సమక్షంలో ఆనందాన్ని అనుభవిస్తామని పేర్కొన్నారు. ప్రేమకు వ్యతిరేక అర్థం ద్వేషం కాదని, భయమని అంటూ, భయంతోనే వ్యక్తులు చెడు పనులు చేస్తుంటారన్నారు. జీవితంలో మనం చేసే పూజల్లో సంకల్పం చెప్పడం మన ఆలోచనలికీ బలాన్ని ఇవ్వడమేనని వివరించారు. మనకు జరిగే మంచి, చెడు అన్నింటికీ ఆలోచనలే ఆలంబన కాబట్టి వాటిని సవరించుకోవడవం పదే పదే మంచి మాటలను పలకడం అవసరం. ఇవి అక్షర సత్యములని ప్రముఖాంధ్ర భావిస్తూంది. ●

గురుదీవెన పునః స్మరణం!

Mahamahopadhyaya	'Anandavan'
Dr. SIVANANDA MURTY	**Bheemunipatnam**
D.Lit (Gitam Uni), D.Lit (PS Tel Uni)	Visakha Dist, A.P.
Peethadhipati	Ph : 08933 229505
Sri Saiva Maha Peetham	Date : 19/07/2012

శ్రీ గోటేటి శ్రీరామారావు గారు ఒక విశిష్టమైన తెలుగు మాసపత్రిక నడుపుతున్నారు. ఆయన ఎటువంటి ఇబ్బందులనీ లక్ష్యపెట్టకుండా ఈ పత్రికను నేటి వరకూ 18 సంవత్సరములు జయప్రదంగా నిర్వహించారు. ఆయన అసహాయశూరుడైన సాంస్కృతిక ఉద్యమకారుడు. భారతీయ సంస్కృతికి, దేశానికి, ప్రజల క్షేమాదులకు ఆయన అంతరంగం అంకిత మైనది. ఆయన సంపాదకీయాలు చూస్తే విషయం తెలుస్తుంది. అనేక అపురూప విషయాలతో కూడిన ఈ పత్రిక తెలుగు ప్రజల ఆదరాభిమానా లతో చిరకాలం కొనసాగాలని ఈశ్వరుడు శ్రీరామారావుగారి ఆరోగ్యము, ఉత్సాహముతో కూడిన ఆయువు ప్రసాదించాలని కోరుతున్నాను.

- కందుకూరి శివానందమూర్తి

వెలది సత్యనారాయణ జీవితం వెలల నెల్లలకు అందనిది!

వెలది సత్యనారాయణను వెంటాడే నీడలు కోకొల్లలు

మనిషి అంత పొట్టీ కాదు, పొడుగూ కాడు. కానీ ఆయన భావాలు, సాహితీ సంభావనలు, సాత్వికమైన దృష్టీ స్వారస్యమైన కలం, సాహితీ క్షేత్రమును సర్వసార సుధారసముగా సేద్యం చేస్తున్నది.

ఉపాధ్యాయుడు కావడమో, విద్యోపనిషత్ప్రభావమో, ఎరుగను కానీ, భక్తి ప్రధాన కార్యములు, భక్త సేవా కార్యములూ, ఆధ్యాత్మికత రంగరించిన కార్యక్రమాల్లో ఆయన పత్రికా విలేఖరిగా తప్ప ఉంటాడు. ఎర్రాప్రెగడలా అచ్చ తెలుగు భాషా విశేషతను ప్రభవింపచేసినా అందరికీ అవగాహనమయ్యే ధోరణిలో వ్రాయడం ఆయనకు కరతలామలకం. ఆయన 'వెంటాడే నీడ' కవితా సంపుటిని చదువుతూంటే 'భారతం' లోని పద్దెనిమిది పర్వాల సారాన్ని ఒక్కొక్క మెతుకుగా పద్దెనిమిది గేయాలలో పద్దెనిమిది మెతుకులను మాత్రమే పంటి రుచికి, వొంటి శుచికీ తగినట్లుగా ఉన్నాయ్.

కన్యాకుమారి నుండి
కాశ్మీరం వరకూ-
అన్న సత్రాలు, చలివేంద్రాలు
ఏర్పాటు చేద్దామనుకున్నా
కుంభకోణాలకు దడిసి
కూర్చుండిపోయా- అంటారు పత్రికారచయిత వెలది సత్యనారాయణగారు తన 'వెంటాడే నీడ' కవితా సంపుటిలో.

ఇది సైటైరా? 'సీ ఎట్ ఎయిరా' నాకు అవగాహనం కాలేదు. కుంభకోణంలోని దేవాలయ గోపురాల్లా- అక్రమ ఆర్జనలు పెరిగిపోతున్నా- అరికట్టే వారు లేరనే ఆర్ద్రత ఆయన కవితా సంపుటి ప్రారంభం లోనే విదితమయ్యింది.

ఇందేదో సత్కవితావేశం వెల్లడయింది; వెలదివారింటి పేరుకు తగినట్లు- వారి కవితావేశానికి 'వెల యిది' యని చెప్పలేము. తులాదండం కూడా చెప్పలేదు, చెప్పదు.

ఆయన 17వ కవితలో- 'సత్యం ఒళ్ళు విరుచుకున్నప్పుడల్లా- అలాసత్యం తలచాటు చేస్తూనే ఉంది' అంటారు. సత్యాసత్యాల మధ్య ఉండే మర్మాలెన్నో 'వెంటాడే నీడ'లో చెబుతారు.

ఇలా భారతంలోని పద్దెనిమిది పర్వాల్లా పరువపు గాయ సంపుటిని గేయ సంపుటి చేసి చెప్పారు.

ఆయనొక 'ఈనాడు' సాంస్కృతిక విలేఖరిగా ఇతఃపూర్వం, స్పెషల్‌గ్రేడు టీచర్ అనీ తెలుసు.

సిక్కింలాటి చిన్న రాష్ట్రాన్నైనా
కౌలుకు తీసుకుని
సాదాసీదా జీవితం గడపాలనుకున్నా
పెద్ద రాష్ట్రాలూ, దేశాలే
అద్దెకు దొరుకుతాయని తెలిసింది-అన్నారు వెలది సత్యనారాయణగారు 'వెంటాడే నీడ' కవితలలోని- మొదటి గేయంలో.

వెల- అది యని నిర్ణయించగల శక్తి ఆయన ఇంటిపేరులోనే ఉంది. సత్యనారాయణ పేరు కాబట్టి సత్యమే చెప్పారని భావిద్దాం.

చకోరం ఆశించేది
ఒక్క చినుకును మాత్రమే
ముత్యంగా మారేందుకు
వాన చినుకు ఒక్కటి చాలు!

-అంటారొకచోట. అదే గేయంలో గాయ మ్రాన్పిడి వంటి 'చురక విసురుతూ
అణగారిన సత్యం ఏదో ఒకరోజు జూలు విదిలిస్తుంది. నిజం బద్దలవుతుంది - అంటూనే
సత్యాన్ని సమాధి చేస్తున్నాం
అసత్యానికి పట్టం కడుతున్నాం- అంటారు.

కొన్ని జంట వాక్యాల్లో వేదన ఉన్నది; గేయ అంత్యంలో వెంటాడే నీడగా ఆవేదన కనిపిస్తుంది. ●

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
"అజంతా"
వక్కపొడి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై
044 25204046, 26171341